సూర్య నేటి దినపత్రిక
18వ వసంతంలోకి..
www.suryaa.com
EVENING EDITION
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
4 PM
www.suryaa.com
మంగళవారం
29-04-2025
పేజీలు: 02

## ఐపీఎల్‌లో నేడు



ఢిల్లీ vs కొల్‌కత్తా
ఢిల్లీ,
రాత్రి:7.30




స్టార్ స్పోర్ట్స్, జియో హాట్ స్టార్‌లో..

## ఐపీఎల్ పాయింట్ల పట్టిక

| టీమ్ | మ్యాచ్‌లు | విన్ | లాస్ | పాయింట్స్ |
|---|---|---|---|---|
| ఆర్సీబీ | 10 | 7 | 3 | 14 |
| ముంబై | 10 | 6 | 4 | 12 |
| గుజరాత్ | 9 | 6 | 3 | 12 |
| ఢిల్లీ | 9 | 6 | 3 | 12 |
| పంజాబ్ | 8 | 5 | 3 | 10 |
| లక్నో | 10 | 5 | 5 | 10 |
| కొల్‌కత్తా | 8 | 3 | 5 | 6 |
| రాజస్తాన్ | 10 | 3 | 7 | 6 |
| సన్‌రైజర్స్ | 9 | 3 | 6 | 6 |
| చెన్నై | 9 | 2 | 7 | 4 |



ఆరెంజ్ క్యాప్
456
ఐపీఎల్ అత్యధిక రన్స్



పర్పుల్ క్యాప్
18
ఐపీఎల్ అత్యధిక వికెట్స్

### 35 బంతుల్లోనే సెంచరీతో
# సరికొత్త చరిత్ర
## 14 ఏండ్ల వైభవ్ సంచలన ఇన్నింగ్స్



వైభవ్ సూర్యవంశీ (38 బంతుల్లో 101, 7 ఫోర్లు, 11 సిక్సర్లు) ఐపీఎల్-18లో పాత రికార్డుల దుమ్ముదులిపి సరికొత్త చరిత్ర సృష్టించాడు. 14 ఏండ్లకే ఐపీఎల్‌లో అరంగేట్రం చేసిన ఈ బీహార్ చిచ్చరపిడుగు.. జైపూర్‌లో సృష్టించిన పరుగుల సునామీకి 2025 సీజన్‌లో వరుస ఓటముల తర్వాత రాజస్థాన్ రాయల్స్ గెలుపు బాట పట్టింది. వైభవ్ విధ్వంసక శతకానికి తోడు యశస్వి జైస్వాల్ (40 బంతుల్లో 70 నాటౌట్, 9 ఫోర్లు, 2 సిక్సర్లు) అజేయ అర్ధశతకంతో రెచ్చిపోగా.. గుజరాత్ టైటాన్స్ నిర్దేశించిన 210 పరుగుల లక్ష్యాన్ని రాజస్థాన్ 15.5 ఓవర్లలోనే రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి దంచేసింది. మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్.. నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 209 రన్స్ చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (50 బంతుల్లో 84, 5 ఫోర్లు, 4 సిక్సర్లు), జోస్ బట్లర్ (26 బంతుల్లో 50 నాటౌట్, 3 ఫోర్లు, 4 సిక్సర్లు) రాణించారు. వైభవ్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. కండ్లెదుట భారీ లక్ష్యం. రాజస్థాన్ గత ఐదు మ్యాచ్‌ల ప్రదర్శనతో పాటు గుజరాత్ బౌలర్ల జోరు చూస్తే రాయల్స్‌కు 'ఈ మ్యాచ్ కూడా గోవిందా!' అనుకున్నారంతా. కానీ ఇటీవలే 18 ఏండ్లు నిండిన ఐపీఎల్ కంటే తక్కువ వయసున్న వైభవ్.. జైపూర్‌లో టైటాన్స్ బౌలర్లపై పిడుగులా విరుచుకుపడ్డాడు. సిరాజ్, ఇషాంత్ శర్మ, వాషింగ్టన్, రషీద్ ఖాన్ వంటి బౌలర్లను క్లబ్‌స్థాయి బౌలర్లుగా మార్చేసి జైపూర్‌లో పరుగుల సునామీని సృష్టించాడు. మ్యాచ్‌లో వైభవ్ 101 పరుగులు చేస్తే అందులో సిక్సర్లు, బౌండరీల రూపంలోనే ఏకంగా 94 పరుగులు వచ్చాయంటే బంతిని అతడు ఎంత కసిగా బాదాడో అర్థం చేసుకోవచ్చు. సిరాజ్ తొలి ఓవర్లో తాను ఎదుర్కొన్న రెండో బంతిని లాంగాన్ మీదుగా సిక్సర్‌గా మలిచిన వైభవ్.. ఇషాంత్ శర్మ వేసిన 4వ ఓవర్లో 6, 6, 4, 6, 4తో ఏకంగా 28 పరుగులు పిండుకున్నాడు. వాషింగ్టన్ ఐదో ఓవర్లో రెండు భారీ సిక్స్‌లు, ఓ బౌండరీతో 17 బంతుల్లోనే ఐపీఎల్‌లో అతడు తొలి అర్ధ శతకాన్ని నమోదు చేశాడు. వైభవ్, జైస్వాల్ జోరుతో పవర్ ప్లేలోనే రాయల్స్ 87/0గా నిలిచింది. ఐపీఎల్‌లో తొలి మ్యాచ్ ఆడుతున్న అఫ్గాన్ బౌలర్ కరీమ్ జన్నత్ ఓవర్లో అయితే బాదుడును వైభవ్ మరోస్థాయికి తీసుకెళ్లాడు. ఆ ఓవర్లో 6, 4, 6, 4, 4, 6తో ఏకంగా 30 రన్స్ రాబట్టి 90లలోకి వచ్చాడు. రషీద్ 11వ ఓవర్లో రెండో బంతిని డీప్ మిడ్ వికెట్ మీదుగా భారీ సిక్సర్‌తో 35 బంతుల్లోనే అతడి తొలి శతకం పూర్తయింది. సెంచరీ తర్వాత వైభవ్.. ప్రసిద్ధ్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయినా జైస్వాల్.. సారథి రియాన్ పరాగ్ (32★) గెలుపు లాంఛనాన్ని పూర్తిచేశారు. ప్రసిద్ధ్ కృష్ణ, రషీద్‌ఖాన్ ఒక్కో వికెట్ తీశారు. ఈ సీజన్‌లో నిలకడగా రాణిస్తున్న గుజరాత్ టాపార్డర్ బ్యాటర్లు రాజస్థాన్‌తోనూ రాణించారు. ఓపెనింగ్ ద్వయం సుదర్శన్ (39), గిల్ తొలి వికెట్‌కు 10 ఓవర్లలోనే 93 పరుగులు జోడించి టైటాన్స్‌కు శుభారంభం అందించారు. పవర్ ప్లేలో ఈ ఇద్దరూ ఓవర్‌కు రెండు బౌండరీలకు తగ్గకుండా ఆడటంతో 6 ఓవర్లకు గుజరాత్ వికెట్ నష్టపోకుండా 53 పరుగులు చేసింది. భారీ మెరుపులేమీ లేకపోయినా ఈ జోడీ నిలకడగా రన్స్ రాబట్టింది. హసరంగ పదో ఓవర్లో స్వీప్ షాట్‌తో 29 బంతుల్లో అర్ధ శతకం సాధించాడు. రెండో స్పెల్‌లో బంతినందుకున్న తీక్షణ 11వ ఓవర్లో రెండో బంతికి సుదర్శన్.. పరాగ్ చేతికి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. బట్లర్ రాకతో గుజరాత్ ఇన్నింగ్స్‌కు ఊపొచ్చింది. ఫిఫ్టీ తర్వాత గిల్.. యుధ్వీర్ 14వ ఓవర్లో రెండు సిక్సర్లు దంచగా హసరంగ ఓవర్లో బట్లర్ 6, 6, 4, 6 బాది 24 పరుగులు పిండుకున్నాడు. శతకం వైపునకు సాగుతున్న గిల్‌ను తీక్షణ 17వ ఓవర్లో పెవిలియన్‌కు పంపాడు. గిల్ నిష్క్రమించినా ఆఖర్లో బట్లర్ దూకుడుతో ఆ జట్టు భారీ స్కోరు సాధించింది.



## కేటీఆర్ ఆరోగ్యంపై ట్వీట్ చేసిన జగన్

జిమ్‌లో వర్కౌట్ చేస్తుండగా గాయపడిన మాజీ మంత్రి కేటీఆర్ త్వరగా కోలుకోవాలని వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ ఆకాంక్షించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. బ్రదర్ కేటీఆర్.. మీరు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాను అని వైయస్ జగన్ పోస్టు చేశారు. ఇక, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జిమ్‌లో వర్కౌట్ చేస్తుండగా గాయపడ్డారు. దీంతో, కొన్ని రోజుల పాటు విశ్రాంతి తీసుకోవాలని కేటీఆర్‌కు వైద్యులు ఆయనకు సూచించారు. ఈ విషయాన్ని కేటీఆర్ ట్విట్టర్‌లో పోస్టు చేశారు. వైద్యుల పర్యవేక్షణలో రికవరీ అవుతున్నట్లు పేర్కొన్నారు. త్వరగా కోలుకొని రోజువారీ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న పలువురు నేతలు, అభిమానులు కేటీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ పోస్టులు పెడుతున్నారు.

## అప్పట్లో నాకు అదే పెద్ద సమస్య

'సంక్రాంతికి వస్తున్నాం' హిట్‌తో జోష్ మీదున్నారు అందాలభామ మీనాక్షి చౌదరి. ప్రస్తుతం నవీన్ పోలిశెట్టి 'అనగనగా ఒక రాజు' సినిమాలో నటిస్తూ బిజీగా ఉన్నారమె. కాలేజీ రోజుల్లో తాను ఎదుర్కొన్న ఓ సమస్య గురించి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికరంగా చెప్పుకొచ్చారు మీనాక్షి. 'కాలేజీ రోజుల్లో చాలామంది నాతో డిస్టెన్స్ మెయింటైన్ చేసేవారు. ప్రత్యేకంగా చూసేవారు. దాంతో నేను కూడా ఇతరులతో ఫ్రీగా ఉండలేకపోయేదాన్ని. మాట్లాడటానికి కూడా ఇబ్బంది పడేదాన్ని. దానికి బలమైన కారణం ఉంది. అదేంటంటే.. ఆ రోజుల్లోనే నా ఎత్తు 6.2. దాంతో నా పక్కన నడిచేందుకు ఫ్రెండ్స్ ఇష్టపడేవారు కాదు. అబ్బాయిలైతే డిస్టెన్స్ మెయింటెన్ చేసేవాళ్లు. అప్పట్లో నా ఎత్తే నాకు అతిపెద్ద సమస్య. ఓ రోజు నాన్నకు నా సమస్యను వివరించా. ఆయన ఆర్మీ ఆఫీసర్. ఏదైనా నిర్మొహమాటంగా చెప్పేస్తారు. 'నీ సమస్యను నువ్వే పరిష్కరించుకో..' అని సింపుల్‌గా సెలవిచ్చారు.



### బిలావల్ తల్లి బెనజీర్, తాత జుల్ఫికర్
## అలీ భుట్టో హత్యలను గుర్తు చేసిన ఒవైసీ

సింధు నది జలాల ఒప్పందంపై పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ నేత బిలావల్ భుట్టో జర్దారీ చేసిన "రక్తం పారుతుంది" వ్యాఖ్యలపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా స్పందించారు. బిలావల్ తన తల్లి, పాకిస్థాన్ మాజీ ప్రధాని బెనజీర్ భుట్టోను, అలాగే తాత, మాజీ అధ్యక్షుడు జుల్ఫికర్ అలీ భుట్టోను ఎవరు హత్య చేశారో తెలుసుకోవాలని ఒవైసీ చురకలంటించారు.పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలన్న భారత ఆలోచనపై బిలావల్ భుట్టో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఒక ర్యాలీలో మాట్లాడుతూ, "సింధు నది మాది, మాకే ఉంటుంది.దాని గుండా మా నీరు ప్రవహిస్తుంది, లేదా వారి రక్తం ప్రవహిస్తుంది" అని అన్నారు. ఈ వ్యాఖ్యలపై భారత్‌లో రాజకీయ పార్టీలకతీతంగా నేతల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది.బిలావల్ వ్యాఖ్యలపై అడిగిన ప్రశ్నకు ఒవైసీ స్పందిస్తూ, "ఇలాంటి పిల్ల చేష్టల గురించి పట్టించుకోవద్దు. తన తాతకు, తల్లికి ఏమైందో ఆయనకు తెలియదాఆయన తల్లిని ఉగ్రవాదులే చంపేశారు. కనీసం దాని గురించి ఆలోచించైనా ఆయన ఇలా మాట్లాడకూడదు. అసలు తను ఏం మాట్లాడుతున్నాడో ఆయనకు




తెలుసా అమెరికా ఏదైనా ఇస్తే తప్ప దేశాన్ని నడపలేని స్థితిలో ఉండి, మమ్మల్ని బెదిరించాలని చూస్తున్నార అని ప్రశ్నించారు."తన తల్లిని ఎవరు చంపారో ఆయన ఆలోచించుకోవాలి. తీవ్రవాదమే ఆమెను బలిగొంది. అదే ఆయనకు అర్థం కాకపోతే, ఇంకేం వివరిస్తాం మీ అమ్మను కాల్చి చంపితే అది తీవ్రవాదం, మా తల్లులను, కుమార్తెలను చంపితే కాద అని ఒవైసీ నిలదీశారు. అణుబాంబులతో భారత్‌ను బెదిరించే పాకిస్థానీ నేతలపైనా ఒవైసీ మండిపడ్డారు. "ఒక దేశంలోకి ప్రవేశించి అమాయకులను చంపితే ఏ దేశమూ మౌనంగా ఉండదని గుర్తుంచుకోండి. అధికారంలో ఎవరున్నా ఇది జరగదు. మీరు మా దేశంపై దాడి చేసిన తీరు, మతం అడిగి మరీ కాల్చి చంపిన విధానం చూస్తుంటే, మీరు ఏ మతం గురించి మాట్లాడుతున్నారు.

### వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించేవరకు
## వైసీపీ పోరాటం ఆగదు


వక్ఫ్ చట్టం ఉపసంహరించేంత వరకు పోరాటం ఆగదని కర్నూలు జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి హెచ్చరించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం మైనారిటీల హక్కుల కాలరాస్తూ రూపొందించిన వక్ఫ్ చట్టంపై వ్యతిరేకంగా సోమవారం కర్నూలు నగరంలో వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. మైనార్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ ఆస్తులను నియంత్రణలోకి తీసుకురావడానికి ఒక చట్టం చేశారని ఇది చాలా అభ్యంతరకరమని మండిపడ్డారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ పార్లమెంటులో బిజెపి ప్రభుత్వానికి అనుకూలంగా ఓటు వేసి మైనార్టీలకు తీవ్ర ద్రోహం చేశారని ఆక్షేపించారు. కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ మైనార్టీ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## కశ్మీర్‌లో 48 పర్యాటక ప్రాంతాలు మూసివేత



పెహల్‌గామ్ ఉగ్రదాడితో కేంద్ర ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. కశ్మీర్ లోయలో భద్రతను కట్టుదిట్టం చేసింది. ఉగ్రవాదుల కోసం ఐదు రోజులుగా వేట కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలోనే కశ్మీర్ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. కశ్మీర్‌లోని పలు పర్యాటక ప్రాంతాలను మూసివేసింది. పెహల్‌గామ్ ఉగ్రదాడిపై ఆగ్రహంతో ఉన్న సైన్యం.. కశ్మీర్‌లోని ఉగ్రవాదుల ఇళ్లను ధ్వంసం చేస్తున్న విషయం తెలిసిందే. ఇందుకు ప్రతీకారంతో రగిలిపోతున్న ముష్కరులు.. పెద్ద ఎత్తున దాడులు, హత్యలకు ప్లాన్ చేస్తున్నట్లు నిఘా వర్గాల నుంచి హెచ్చరికలు వస్తున్నాయి. కశ్మీర్ లోయలో మరిన్ని ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న నిఘా సంస్థల హెచ్చరికలతో అప్రమత్తమైన ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. కశ్మీర్‌లో మొత్తం 87 పర్యాటక ప్రాంతాలుండగా.. అందులో 48 ప్రాంతాలను మూసివేసింది. ఆ ప్రాంతాల్లో సాయుధ బలగాలతో భద్రత కల్పించిన తర్వాతే వాటిని తిరిగి ఓపెన్ చేస్తామని వెల్లడించింది.

## కెనడా ప్రధానిగా మార్క్ కార్నే!



కెనడా పార్లమెంట్ ఎన్నికల్లో లిబరల్ పార్టీ విజయం దిశగా వెళ్తోంది. ప్రధానిగా మార్క్ కార్నే ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రధాని పొజిషన్‌ను ఆయన దాదాపు సుస్థిరం చేసుకున్నట్లు తాజా సమాచారం ప్రకారం తెలుస్తోంది. మార్చి నెలలో జస్టిస్ ట్రూడో తప్పుకున్న తర్వాత.. రెండు నెలల్లోనే ఓటర్ల మనసును కార్నే గెలుచుకోగలిగారు. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వాణిజ్య విధానాలకు మార్క్ కార్నే గట్టిగా కౌంటర్ ఇచ్చారు. తన ఎన్నికల ప్రచారం ఆయన ట్రంప్‌నే టార్గెట్ చేశారు. గతంలో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ చీఫ్‌గా చేశారు. రాజకీయంగా ఎటువంటి హోదాలో లేరు. కానీ ట్రంప్ వ్యతిరేక ప్రచారంతో ఆయన అడ్వాంటేజ్ సాధించారు. దీంతో ఓట్లను గెలుచుకోగలిగినట్లు అంచనా వేస్తున్నారు. కెనడా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే తన లక్ష్యమని కార్నే పేర్కొన్నారు. ప్రస్తుతం చీకటి రోజులు ఉన్నాయని తెలుసు అని పేర్కొన్నారు. కార్బన్ ట్యాక్స్‌ను రద్దు చేశారు. పర్యావరణ సమతుల్యత గురించి ఎన్నికల ప్రచారంలో చేశారాయన. కార్నేకు పార్లమెంట్‌లో పూర్తి మద్దతు వస్తుందా లేదా అన్న విషయం ఇంకా స్పష్టంగా తెలియదు. ఆయనకు ఎవరు సపోర్టు ఇస్తారో కూడా ఇప్పడే చెప్పలేం. పియరీ పొయిలివ్రే కు చెందిన కన్జర్వేటివ్ పార్టీ కీలక స్థానాల్లో గెలిచినా, ఆ పార్టీ పరాజయం అంచున ఉన్నది. హౌజ్ ఆఫ్ కామన్స్‌లో మొత్తం 343 స్థానాలు ఉన్నాయి.

సూర్య www.suryaa.com EVENING EDITION 4PM



## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చెయ్యడం టీడీపీకి కొత్తేమి కాదు

స్థానిక సంస్థల్లో బలం లేకపోయినా దొడ్డిదారిలో కూటమి నేతలు పదవులు కైవసం చేసుకోవడం సిగ్గుచేటని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి విమర్శించారు. సోమవారం విశాఖపట్నం, గుంటూరు నగర మేయర్ పదవులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా మరో ఐదు మున్సిపాలిటీలలో మొత్తం తొమ్మిది పదవులకు జరిగిన ఎన్నికల్లో టీడీపీ కూటమి నేతలు అనుసరించిన తీరును అప్పిరెడ్డి తీవ్రంగా ఖండించారు. తాడేపల్లిలోని వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..స్థానిక సంస్థల పదవులకు జరిగిన ఎన్నికల్లో టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో సజావుగా సాగుతున్న పాలనను చంద్రబాబు చెడగొడుతున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలు మెజారిటీ ఇవ్వనప్పుడు ఎందుకు అధికారం కోసం తాపత్రయం పడుతున్నారని ప్రశ్నించారు. గతంలో తాడిపత్రి మున్సిపాలిటీలో మా పార్టీకి స్వల్ప మెజారిటీ తగ్గినా మేం ప్రజాస్వామ్యాన్ని గౌరవించామని, అక్కడి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకరరెడ్డి సైతం వైయస్ జగన్ ని మెచ్చుకున్నారని గుర్తు చేశారు. ఇవాళ ఏం జరుగుతుందో చూసి జనం నవ్వుతున్నారని తెలిపారు.

## రొమాంటిక్ జోనర్‌లో సైలేష్ కోలను తదుపరి చిత్రం

ప్రముఖ డైరెక్టర్ సైలేష్ కోలను దర్శకత్వం వహించిన 'హిట్ 3' విడుదల కోసం సన్నద్ధమవుతున్నారు. నాని మరియు శ్రీనిధి శెట్టి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రం మే 1, 2025న బహుళ భాషలలో థియేటర్లను తాకనుంది. ఈ సినిమా పై భారీ అంచనాలు ఉన్నాయి. తన తీవ్రమైన యాక్షన్ థ్రిల్లర్లకు పేరుగాంచిన శైలేష్ ఎల్లప్పుడూ తన కథలలో భావోద్వేగ ప్రేమ ట్రాక్‌లను మిళితం చేస్తారు. హిట్ 1, హిట్ 2, సైన్ధవ్ వరకు ఈ రొమాంటిక్ అంశాలు అతని ఉద్రిక్తమైన కథనాలకు లోతు మరియు సాపేక్షతను జోడించాయి. ఇటీవల ఒక అభిమాని ఇన్‌స్టాగ్రామ్‌లో హిట్ 2 నుండి అడివి శేష్ మరియు మీనాక్షి చౌదరి మధ్య ప్రేమ ట్రాక్‌ను పంచుకున్నారు. దర్శకుడు నుండి పూర్తి స్థాయి ప్రేమకథను ఆశించవచ్చా అని అడిగారు. అందుకు శైలేష్ , "ఖచ్చితంగా---అతి త్వరలో" అని పోస్ట్ చేసారు. కళా ప్రక్రియలో మార్పు హోరిజోన్లో ఉండవచ్చని సూచించింది.





## పద్మ భూషణ్ అందుకున్న తరువాత బాలకృష్ణ తొలి రియాక్షన్

టాలీవుడ్ నటుడు, రాజకీయ నాయకుడు నందమురి బాలకృష్ణ న్యూ ఢిల్లీలో సోమవారం మధ్యాహ్నం భారతదేశపు మూడవ అత్యధిక పౌర అవార్డు అయిన పద్మ భూషణ్‌ను అందుకున్నారు. భారత ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ము నుండి ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్న బాలయ్య చిత్రాలు మరియు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సాంప్రదాయ పాంచె కట్టులో బాలయ్య గర్వంగా ఈ అవార్డుని అందుకున్నారు. తన పద్మ గౌరవం గురించి మాట్లాడుతూ... బాలయ్య తాను చాలా ఆనందంగా ఉన్నారు. నా బసవతారకం ఆసుపత్రి దేశంలోని ఐదు అతిపెద్ద ఆసుపత్రులలో ఒకటి అని ఆయన చెప్పారు. బాలయ్య ఇంకా చాలా ముందుగానే పద్మ అవార్డును అందుకున్నారని ప్రజలు తరచూ చెప్పారు. అయితే నేను వరుసగా నాలుగు హిట్ సినిమాలు ఇచ్చినందున సమయం సరైనదని నేను వారికి చెప్పాను, నేను క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్ అయ్యాను మరియు నేను 50 సంవత్సరాలు నటుడిగా పూర్తి చేశాను అని ఆయన ముగించారు. వర్క్ ఫ్రంట్ లో చూస్తే నటుడు బోయపాటి శ్రీను దర్శకత్వం వహిస్తున్న 'అఖండ 2 తాండవం' లో కనిపించనున్నారు.

## పార్టీ నినాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలి

రాజకీయం పేరుతో చంద్రబాబు ఆడుతున్న వికృత క్రీడను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైయస్ఆర్‌సీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ అధికార ప్రతినిధులకు పిలుపునిచ్చారు. సోమవారం వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు, అనుబంధ విభాగాల రాష్ట్ర అధికార ప్రతినిధులకు వర్క్ షాప్ నిర్వహించారు. పార్టీ కార్యక్రమాలను ఏరకంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలనే అంశంపై అధికార ప్రతినిధులకు పార్టీ స్టేట్ కో -ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (మీడియా) పూడి శ్రీహరి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ...... పార్టీ ఆలోచనలను, విధానాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రత్యర్థులకు ధీటుగా వాళ్ళలోకి ఎలా తీసుకెళ్లాలి అన్న అంశాలపై అవగాహన కలిగించడమే ఈ వర్క్ షాప్ ఉద్దేశం. రాజకీయ పార్టీ ప్రతినిధులుగా మీరు ఈ మెళకువలు వాడుకుని జనంలోకి తీసుకునిపోవాలి. మీ ద్వారా పార్టీని మరింత బలోపేతం కావాలి. మీడియానే నమ్ముకుని దాని ద్వారానే ప్రజలను భ్రమలో పెట్టే బలమైన, అత్యంత శక్తివంతమైన దురాలోచనలు చేయగలిగే ప్రత్యర్థిని మనం ఎదుర్కుంటున్నాం.





## గ్రూప్ 1 పిటిషనర్లకు హైకోర్టు షాక్

తెలంగాణలో గ్రూప్ 1 ఉద్యోగాల నియమాక ప్రక్రియ ఇప్పట్లో పూర్తయ్యేలా లేదు. తాజాగా నియామక ప్రక్రియకు బ్రేక్ పడిన సంగతి తెలిసిందే. తెలంగాణ హైకోర్టు.. గ్రూప్ 1 నియామకాలపై స్టే విధించింది. గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ.. 19 మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఒక నిరుద్యోగ అభ్యర్థి హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. వీరితో పాటు.. రెండు నిర్దిష్ట పరీక్షా కేంద్రాల్లో పరీక్ష రాసిన కొందరు అభ్యర్థులు అధికంగా ఎంపికయ్యారని ఆరోపిస్తూ మరో 20 మంది అభ్యర్థులు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో గ్రూప్ 1 నియామకాలపై హైకోర్టు స్టే విధించింది. అంతేకాక గ్రూప్ 1 పిటిషనర్లకు హైకోర్టు భారీ షాక్ ఇచ్చింది. తప్పుడు ప్రమాణ పత్రాలతో తప్పుదోవ పట్టించారని పేర్కొంటూ పిటిషనర్లకు భారీగా జరిమానా విధించింది. గ్రూప్1 పిటిషనర్లకు తెలంగాణ హైకోర్టు భారీ షాక్ ఇచ్చింది. వారికి జరిమానా విధించింది. పిటిషనర్లు తప్పుడు ప్రమాణపత్రాలతో కోర్టును తప్పుదోవ పట్టించారని జస్టిస్ నగేష్ భీమపాక ఆరోపించారు.

## అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు సన్నాహాలు

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి ఎలాంటి ఢోకా లేదని, త్వరలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా రాజధాని నిర్మాణ పనులు పునఃప్రారంభమవుతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక అమరావతి అన్‌స్టాపబుల్ అన్నారు. తాను మాటలు చెప్పే వ్యక్తిని కాదని, ప్రజలకు మేలు చేసి చూపిస్తానని పేర్కొన్నారు.తనపై అపారమైన నమ్మకంతో 29 వేల మంది రైతులు దాదాపు 34 వేల ఎకరాల భూమిని రాజధాని నిర్మాణం కోసం స్వచ్ఛందంగా ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములయ్యేందుకు రైతులు ముందుకు రావడం ప్రశంసనీయమని కొనియాడారు. దివంగత ప్రధాని, తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు 1991లో ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలను తాను అందిపుచ్చుకుని, భవిష్యత్తు ఐటీ రంగంలోనే ఉందని ముందుగానే గుర్తించి, దానికి అధిక ప్రాధాన్యత ఇచ్చానని చంద్రబాబు తెలిపారు. ఆ దూరదృష్టితోనే హైదరాబాద్‌లో కేవలం 14 నెలల్లో హైటెక్ సిటీని నిర్మించామని ఆయన వివరించారు.ప్రస్తుతం తమ దృష్టి అంతా అమరావతిపైనే కేంద్రీకృతమైందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. త్వరలోనే అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్



హబ్ ఏర్పాటు చేయనున్నట్లు కీలక ప్రకటన చేశారు. అంతేకాకుండా, అమెరికాలోని సిలికాన్ వ్యాలీకి దీటుగా ఇక్కడ 'క్వాంటమ్ వ్యాలీ' ఏర్పాటుకు కూడా పునాది వేస్తున్నామని వెల్లడించారు. "ఒకప్పుడు నేను ఐటీ గురించి మాట్లాడితే కొందరికి అర్థం కాలేదు. ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటింగ్ గురించి ప్రస్తావిస్తే, అదేమిటని కొందరు అడుగుతున్నారు" అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త (ఎంట్రప్రెన్యూర్) తయారు కావాలన్నదే తన ఆకాంక్ష అని ఆయన తెలిపారు.అమరావతిలో ఇప్పటికే విట్, ఎస్ఆర్ఎం వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించాయని, భవిష్యత్తులో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన విశ్వవిద్యాలయాలు కూడా ఇక్కడికి రానున్నాయని చంద్రబాబు వివరించారు. రాజధాని కోసం భూములిచ్చి త్యాగాలు చేసిన 29 వేల మంది రైతులు, రైతు కూలీలకు అండగా నిలవాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని ఆయన ఉద్ఘాటించారు. రైతులకు మరింత చేయూతనివ్వడంలో భాగంగా, వారిలో కొందరిని దత్తత తీసుకుని సహకరించాలని తాను విట్ యూనివర్సిటీ ఛాన్సలర్ జి. విశ్వనాథన్‌ను కోరినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.అమరావతి విట్ వర్సిటీలో 'వి లాంచ్‌పాడ్ 2025 - స్టార్టప్ ఎక్స్ పో'లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. క్యాంపస్‌లో మహాత్మాగాంధీ బ్లాక్, వి.వి.గిరి బ్లాక్, దుర్గాబాయి దేశ్ ముఖ్ బ్లాక్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీఎం చంద్రబాబు మాట్లాడారు.

## అక్టోబర్ లో బాహుబలి రీ రిలీజ్..

తెలుగు చలన చిత్ర పరిశ్రమ స్థాయిని పెంచిన చిత్రం బాహుబలి.ఈ సినిమా తర్వాత టాలీవుడ్ సినిమా స్థాయి పూర్తిగా మారింది. భారీ బడ్జెట్‌తో అత్యద్భుతమైన చిత్రాలు రూపొందుతున్నాయి. బాలీవుడ్ తో పాటు ఇతరులు కూడా మన పరిశ్రమపై దృష్టి సారిస్తున్నారు. బాహుబలి చిత్రం రెండు పార్ట్‌లుగా విడుదలై కనీవిని రికార్డులని సాధించింది. తొలి పార్ట్ కన్నా కూడా రెండో పార్ట్ సినీ ప్రియులలో ఎంతో ఆసక్తిని కలిగించింది. కట్టప్ప బాహుబలిని ఎందుకు చంపాడు అనే సస్పెన్స్ తో బాహుబలి రెండో పార్ట్ బాక్సాఫీస్‌ని షేక్ చేసింది అని చెప్పాలి. భారీ అంచనాల నడుమ అన్ని భాషల్లో విడుదలైన ఈ చిత్రం కలెక్షన్స్ పరంగా ఒక సునామీని సృష్టించింది. బాహుబలి సినిమాతో దర్శకుడు రాజమౌళి, హీరో ప్రభాస్‌లకే కాదు అందులో నటించిన ప్రతి ఒక్కరికి కూడా మంచి పేరు ప్రఖ్యాతలు లభించాయి. టీవీ టెలికాస్ట్ లో కూడా బాహుబలి చిత్రం ఒక ప్రభంజనం. అలాంటి చిత్రాన్ని రీ రిలీజ్ చేయబోతున్నట్టు ఆ చిత్ర నిర్మాతలు అధికారిక ప్రకటన చేశారు. ఈ సినిమా విడుదలై అక్టోబర్ నాటికి సరిగ్గా పదేళ్లు పూర్తి కానున్న సందర్భంగా మేకర్స్ ఈ చిత్రాన్ని అక్టోబర్ నెలలో రీరిలీజ్ చేయాలని అనుకుంటున్నారు. అక్టోబర్ అంటూ రిలీజ్‌కి ఇంకా నాలుగు నెలల సమయం ఉంది. ఇంత త్వరగా ప్రకటన చేశారంటే మూవీ ప్రమోషన్స్ ఓ రేంజ్‌లో చేయబోతున్నారని అర్థమవుతుంది. రీరిలీజ్‌లో కూడా బాహుబలి చిత్రం రికార్డులు సాధించేలా మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.



## 'డ్రాగన్' స్పెషల్ సాంగ్‌లో రష్మిక మందాన?



ప్రశాంత్ నీల్ - ఎన్టీఆర్ కలయికలో రాబోతున్న సినిమా పై రోజుకొక రూమర్ వినిపిస్తోంది. పైగా ఈ సినిమాకు సంబంధించి ఎలాంటి వార్త వచ్చినా నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఈ క్రమంలోనే ఈ సినిమాలో మేకర్స్ ఓ స్పెషల్ సాంగ్ ను ప్లాన్ చేశారట. కాగా ఈ స్పెషల్ సాంగ్ కి సంబంధించి ఓ క్రేజీ న్యూస్ వినిపిస్తోంది. ఈ మూవీలో క్రేజీ బ్యూటీ ' రష్మిక మందాన' ఈ స్పెషల్ సాంగ్ లో కనిపించనుందనే వార్త వినిపిస్తోంది. మరి ఈ వార్తలో ఎంత వాస్తవం ఉందో చూడాలి. ఇక ఈ మూవీ టైటిల్ 'డ్రాగన్' అని ప్రచారంలో ఉంది. ఐతే, 'డ్రాగన్' సినిమాని ఎన్టీఆర్ కెరీర్ లోనే అత్యుత్తమ సినిమాల్లో ఒకటిగా చేయాలని ప్రశాంత్ నీల్ ప్రయత్నం చేస్తున్నాడట. అందుకే, ఈ సినిమా స్క్రిప్ట్ కోసం ప్రశాంత్ నీల్ చాలా టైమ్ తీసుకున్నాడు. కాబట్టి, ఇప్పటి వరకూ ప్రశాంత్ నీల్ తీసిన అన్ని సినిమాల్లోకల్లా బెస్ట్ సినిమా ఇదే అవుతుందని అంచనాలు ఉన్నాయి.

## చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగమే లిక్కర్ స్కాం ఆరోపణలు

కూటమి సర్కార్ తాజాగా లిక్కర్ స్కాం అంటూ చేస్తున్న హంగామా అంతా సృష్టించిన బేతాళ కథ అని వైయస్ఆర్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు ఎం.మనోహర్‌రెడ్డి మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ గాలినంతా పోగుచేసి ప్రభుత్వం తప్పుడు కేసులకు తెగబడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస ఆధారాలు లేని ఈ కేసులో అక్రమ అరెస్టులు చేస్తున్నారని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై నమోదైన కేసులకు కౌంటర్‌గా చంద్రబాబు డైరెక్షన్‌లో ఈ లిక్కర్ స్కాంను సృష్టించారని ధ్వజమెత్తారు. అయన మాట్లాడుతూ..... గతంలో తెలుగుదేశం పాలనలో మద్యం కుంభకోణం జరిగితే దానిమీద వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో విచారణ జరిపి కేసు పెట్టడం జరిగింది. దానిమీద దర్యాప్తులో నేటి ముఖ్యమంత్రి చంద్రబాబును ఏ-3 గా చేర్చడం జరిగింది. ఎక్సైజ్ శాఖ మంత్రి, ఐఏఎస్ అధికారి కూడా ఇందులో నిందితులుగా ఉన్నారు. తాజాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దానికి కౌంటర్‌గా . ఆయనేమన్నా విజిల్ బ్లోయరా? లిక్కర్ కేసులతో అతనికేం సంబంధమో తెలియదు. 09.09.2024న రిజిస్టర్ పోస్టు ద్వారా ఢిల్లీ స్కాం కంటే ఎక్కువ స్కాం ఇక్కడ జరిగిందని ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌కు సదరు వ్యక్తి లేఖ పంపితే




అదే రోజు స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు విచారణ చేయమని ఆదేశించారట. ఎవరెవర్ని విచారించారో తెలియదు కానీ, కేవలం 9 రోజుల్లోనే రూ. 4 వేల కోట్ల కుంభకోణం జరిగిందని రిపోర్టు ఇచ్చారు.